విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 06, జనవరి 2023

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగామారిందని రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం బొమ్మనహాళ్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణము వద్ద బొల్లన గుడ్డం గ్రామానికి చెందిన వీరేష్ అను లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.80,000 చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన వీరేష్ అను లబ్ధిదారులకి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వ భరోసాగా నిలుస్తుంది అన్నారు. తమను ఆదుకున్నందుకు వీరేష్ లబ్ధిదారుడు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, శాసనసభ్యుడు కాపు రామచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ పద్మ చంద్రశేఖర్ రెడ్డి, వైకాపు మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు రమేష్, మనోహర్శెట్టి, సర్పంచ్ గాదిలింగ, ఎంపిటిసి వంశీ, వీరన్న గౌడ్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యార్థులు స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని రామకృష్ణ సేవా సమితి బావ ప్రచార పరిషత్ రాయలసీమ కన్వీనర్ డాక్టర్ పి. త్రిశూల్ పాణి అన్నారు. గురువారం ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం

వారోత్సవాల కార్యక్రమాలను ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై. సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచ దిశ దశల చాటున వ్యక్తిని కొనియాడారు. వివిధ విభాగాలు కి చెందిన సీనియర్ అధ్యాపకులు సులోచన, అలీ ఆఫ్ హుస్సేన్, చంద్రం బాబు, ధనలక్ష్మి, చంద్రమోహన్,రాజేష్ తదితరులు విద్యార్థులను ఆలోచింపచేసే విధంగా స్వామి వివేకానంద యొక్క జీవిత చరిత్రను తెలియజేశారు. డాక్టర్ త్రిశూల్ పాణిని కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర-ఉరవకొండ: కుప్పంలో మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధ్యక్షులు చంద్రబాబు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం పట్ల ఉరవకొండలో తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ వన్ మరియు బ్రిటిష్ కాలంలో ఉన్న నల్ల చట్టాలను 1861 పోలీస్ యాక్ట్ ను తీసుకొచ్చి ర్యాలీలు బహిరంగ సభలను నిషేధించడం దుర్మార్గమైన చర్యాని పేర్కొన్నారు. అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం, ప్యారం కేశవానంద, మాజీ సర్పంచులు గోవిందు, వెంకటేశులు ఓబులేసు మైనార్టీ నాయకులు కలందర్, రహంతుల్లా వీరితో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని లింగదహల్ గ్రామంలో వైద్యాధికారి గీతాభార్గవి ఆధ్వర్యంలో గురువారం వైద్య సిబ్బంది లింగ వివక్షత నిర్మూలన చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు నాలుగు నుండి ఐదు మాసాల సమయంలో స్కానింగ్ ద్వారా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయరాదని, 1994 యాక్ట్ తెలియజేస్తుంది. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి ప్రోస్తహించిన వారికి రూ.10,000 జరిమాన తో పాటు మూడు సంవత్సరాలు జైలు శిక్ష అని తెలిపారు. ఎం.ఎల్ హెచ్ పి అలివేలు, ఏఎన్ఎం ఎర్రమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, అంగన్వాడీ టీచర్ సౌజన్య, ఆశ గంగమ్మ పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడికి పరామర్శ

విశాలాంధ్ర-యాడికి: వైసీపీ యాడికి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ని గురువారం ఎంపీ తలారి రంగయ్య పరామర్శించారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు అనారోగ్యంతో అనంతపూరం లోని కిమ్స్ సవేరా ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందు తున్నాడని తెలుసుకున్న ఎంపీ తలారి రంగయ్య హాస్పిటల్ కి వెళ్లి బొంబాయి రమేష్ నాయుడు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని,హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం బొంబాయి రమేష్ నాయుడు కుమారుడుతో ఇక్కడ కానీ,మెరుగైన వైద్య సేవలకు మరి ఎక్కడికి వెళ్ళినా మీకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

జీ తెలుగులో బింబిసార, సరికొత్త సీరియల్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : అద్భుతమైన సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో తెలంగాణ, ఆంధ్రపదేశ్ రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే జీ తెలుగు ఇప్పుడు కొత్త ఏడాది 2023లో కూడా ఆడియన్స్ కి అద్భుతమైన ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చేందుకు సిద్ధమైందని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఇందుకోసం ఓ సరికొత్త సీరియల్ని ప్రారంభిస్తోందని, అలాగే సూపర్ హిట్ సినిమా బింబిసారను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రసారం చేయబోతోందన్నారు. ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తోందన్నారు. కల్యాణ్ రామ్, కేథరిన్ థ్రెసా హీరో హీరోయిన్లుగా నటించరన్నారు. అలాగే మహి గౌతమి, రాఘువేంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్‌ను ప్రారంభిస్తున్నామని, ఈ సీరియల్ జనవరి 9 సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుందన్నారు. ఈ రెండింటితో కొత్త ఏడాది మొదటి వారంలోనే ప్రేక్షకుల కోసం అద్భుతమైన వినోదాన్ని జీ తెలుగు సిద్ధం చేసిందని చెప్పారు.

దర్గాను సందర్శించిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెనుగొండ బాబా ఫక్రుద్దీన్ దర్గాను ఉరవకొండ వైసీపీ మైనార్టీ విభాగం నాయకులు గురువారం సందర్శించారు. వచ్చే ఎన్నికల్లో విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ప్రజలందరూ కూడా సుఖ శాంతులతో ఆయు ఆయురారోగ్యాతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ ప్రార్థనల్లో వక్ఫ్ బోర్డు సభ్యుడు మిరం బాషా,కో అప్షన్ సభ్యులు పామిడి సలీం, నాయకులు వడ్ల సలీం, మైనార్టీ నాయకులు పామిడి జాకీర్, అన్వర్, జిలన్ ,షా కిర్,శర్మస్, బ్యాల్ల ప్రసాద్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-గుంతకల్లు: హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్ లో టిడిపి పార్టీ ఇవ్వగలం శిక్షణ తరగతుల్లో గురువారం గుంతకల్లు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వాల్మీకి రాము, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్, నందీశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విషయాలపై ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ఉద్యమ కార్యచరణ విషయాలపై యువగళం కదలిరావాలని చర్చించారని తెలిపారు.

హామీలను నెరవేర్చడమే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-రాప్తాడు: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే సీఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలో గాండ్లపర్తి గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నరేళ్లలో లబ్ధి పొందిన పత్రాలను

లబ్ధిదారులకు అందజేశారు. కన్వీనర్ జూటూరు శేఖర్ యూత్ కన్వీనర్ చిట్టి రెడ్డి సత్తిరెడ్డి, మరూరు ఆది, ఎంపీటీసీ రాముడు, డొక్కా రామచంద్ర, చిన్నకృష్ణారెడ్డి, బాలకృష్ణారెడ్డి, జానగాని శివయ్య, విజయశంకర్, రమేష్, గవ్వల నల్లప్ప, నాగరాజు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ సిలబస్‌ను పకడ్బందీగా అమలు చేద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే విద్యా సంవత్సరం నుంచి జిల్లాలో ఎంపికైన పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను పకడ్బందీగా అమలు చేద్దామని విద్యాశాఖ ఆర్జేడీ, జిల్లా ఇంచార్జి డీఈఓ వెంకటకృష్ణారెడ్డి సూచించారు. గురువారం రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ లో సిబిఎస్ఈ సిలబస్ బోధించడానికి ఎంపికైన మేనేజ్మెంట్ స్కూల్స్ హెచ్ ఎంలు, ప్రిన్సిపాల్స్ కు శిక్షణ ఇచ్చారు. ఆర్జేడీ మాట్లాడుతూ ప్రస్తుతం ఎనిమిదో తరగతిలో ఈ విధానాన్ని అమలు చేస్తుండగా, 1 నుంచి 7 తరగతులకు మ్యాథమ్యాటిక్స్, ఇంగ్లిష్ టెక్ట్స్ బుక్స్, 6, 7 తరగతులకు జనరల్ సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి సీబీఎస్సీ సిలబస్‌తో కూడిన కొత్త పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. సోషల్ సైన్సెస్ మాత్రం రాష్ట్ర (ఏపీ చరిత్ర) సిలబస్ ఉంటుందన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

విశాలాంధ్ర-శెట్టూరు: ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని మాయమాటలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి ముంచేసిన వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు వైసీపీ ప్రభుత్వం పై విమర్శించారు. యాటకల్లు

గ్రామ పంచాయతీ లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఏర్పాటు చేసిన రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం దిగజారిపోయిందన్నారు.మండల కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి, అధికార ప్రతినిధి రామ్ రాజ్, ప్రధాన కార్యదర్శి ఆదిశేషు, నాగేష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, ఇమ్రాన్ ఖాన్, చంద్ర, మారుతి ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రతిపక్షాల గొంతు నొక్కే జీవో నెంబర్ 1ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 మరియు 1861 పోలీసు యాక్ట్ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ గురువారం ఉరవకొండలో సీపీఐ నాయకులు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం ఇలాంటి ఎన్ని జీవోలు తెచ్చినా ప్రతిపక్షాల గొంతు నొక్కలేదన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. బ్రిటిష్ పరిపాలనలోని చట్టాలను తీసుకొచ్చి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడానికి ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలను చేస్తుందని ఆరోపించారు. అనంతరం తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెన్నారాయుడు, ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాజు, మహిళా సంఘం నాయకులు నూర్జహాన్,వన్నూరమ్మ పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: జీవో నెంబర్ ఒకటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిని అమలులోకి తీసుకురావడం విచారకరమని ఆయన ఎద్దేవ చేశారు. ప్రతిపక్షాలు వామపక్ష పార్టీలు ఉద్యమాలు రాస్తారోకో ఆందోళన చేస్తే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి ఈ నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని, జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని, ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, మల్లికార్జున ,రామన్న ముత్యాలన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీని అరికట్టేందుకు పాదయాత్ర

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఇసుక దోపిడీని ఎండ కట్టేందుకు ఈనెల తొమ్మిదిన పాదయాత్ర చేపడుతున్నట్లు అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని శ్రీధర్ ఘట్ట గ్రామంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కాల్వ మాట్లాడుతూ రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి శాసనసభ్యుడు అయిన తొలి నాటి నుండి గుండ్లపల్లి నుండి కర్ణాటక కు ఇసుక తరలిస్తుంటే ప్రజలే అడ్డుకొని కనేకల్లో పోలీసులకు పట్టించిన సంఘటన ఉంది. చాలా సందర్భాల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తూ ఈ దోపిడీపై ఎప్పటికప్పుడు ఎండగడుతూ వస్తున్నాము. ఈ పాదయాత్రకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు పాలపంచుకొని జయప్రదం చేయాలని కోరారు. టీడీపీ మండల కన్వీనర్లు బలరామిరెడ్డి, హనుమంతు రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, టిడిపి సీనియర్ నాయకులు అప్పారావు, మాలపాటి ధనుంజయ, పయ్యావుల మోహన్, లారీ చంద్రశేఖర్, గోవిందు, గోపాల్, సైకిల్ షాప్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదికను బలోపేతం చేయండి

విశాలాంధ్ర అనంతపురం అర్బన్: గత నెల 27 న విజయవాడ అఖిల పక్ష సమావేశం లో ఏర్పాటైన ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక ను మరింత బలోపేతం చేయడానికి సీపీఐ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో గురువారం ఆపార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రామక్రిష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో 2023 పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ, వైసీపీ ప్రభుత్వం తొలగించిన పింఛన్లు, టిడ్కో ఇళ్ళు, జగనన్న ఇళ్ళ నిర్మాణాలు, రైతాంగ సమస్యలు, ప్రత్యేక హోదా, విభజన చట్టం లోని హామీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తిఅయిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు స్వాధీన పరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆపార్టీ శ్రేణులకు సూచించారు. జగనన్న ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న లక్షా ఎనభైవేలు చాలదని,5 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నరు. జగనన్న ఇళ్ళ లబ్దిదారులతో ఈ నెల 17 నుండి 30 వరకు అర్జీలపై సంతకాలు సేకరించాలన్నారు. ఫిబ్రవరి 6 న జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయాలన్నారు. ఏపికి ప్రత్యేక హోదా విభజన చట్టం హామీల సాధన కోసం జనవరి 20 నుండి ఫిబ్రవరి 4 వరకు జరగనున్న బస్సు యాత్ర విజయవతంగా జరిగేందుకు పార్టీ శ్రేణులు సహకరించాలన్నారు. రైతాంగ సమస్యలపై రైతు సంఘం ఐక్య వేదిక చేపట్టిన సమైక్య ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, రాజారెడ్డి, గోవిందు, రామక్రిష్ణ, రంగయ్య,లింగమయ్య, కేశవ రెడ్డి,నారాయణ స్వామి, రమణ,పద్మావతి, మల్లికార్జున, నాగార్జున, రాజేష్ గౌడ్, చిరంజీవి, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర తదితరులు పాల్గొన్నారు.

జోరందుకుంటున్న సీపీఐ సభ్యత్వాలు

అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఊపందుకుంది.నగర కార్యదర్శి శ్రీరాములు నేతృత్వంలో సుమారు వెయ్యి మంది శ్రేణులు పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ కు నగర నాయకులు సభ్యత్వ నమోదుకు సంబందించిన లక్షరూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ నగర నాయకులను అభినందించారు.

పేదల డబ్బుతో ఆటలు ప్రేక్షక పాత్రలో అధికారులు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాష్ట్రంలో పేదల ఇళ్ల నిర్మాణాలంతా జగన్మాయగా మారిందని.. మాజీ మంత్రి పరిటాల

సునీత విమర్శించారు. పేరుకు లక్షల మందికి ఇళ్ల నిర్మాణాలు అని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో 90శాతం ఇళ్లు పునాదులు కూడా దాటలేదన్నారు. ఇక నాణ్యత గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే.. అంత మంచిదన్న చందంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలన్నీ రాక్రీట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ అండ్ లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు అప్పగించడంపై ఆమె కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. అసలు ఈ సంస్థకు టెండర్లు పిలవకుండా ఎలా కాంట్రాక్టు ఇస్తారని సునీత ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమం.. అందునా ప్రజా ధనంతో చేస్తున్న వాటికి టెండర్లు పిలకపోవడం ఏంటని నిలదీశారు. ఎక్కడికక్కడ లబ్ధిదారులతో నేరుగా ఒప్పందం అంటూ రాక్రీట్ సంస్థకు పనులు అప్పగించారన్నారు. అసలు ఆ సంస్థకు గతంలో ఉన్న అనుభవం ఏంటి.. వారి వద్ద ఉన్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏంటి అన్నవి ప్రభుత్వం పరిశీలించిందా అని ప్రశ్నించారు. ఈ సంస్థ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి బంధువులు, అనుచరులది కావడంతోనే ప్రభుత్వం గోప్యంగా ఈ టెండర్లు అప్పగించిందన్నారు. ఎక్కడైనా లబ్ధిదారులకు ఫలానా కంపెనీ ఇళ్లు నిర్మిస్తుందని చెప్పారా అని నిలదీశారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కుమారుడితో పాటు ఆయన అనుచరులకు ఇంత యధేచ్ఛగా కోట్ల రూపాయల విలువ చేసే పనులు కట్టబెట్టారన్నారు. పోనీ సంస్థ ఏదైనా సరే పనులైనా పురోగతి ఉందా అంటే.. అదీ లేదన్నాని మండిపడ్డారు.

విద్యతో ఉన్నత శిఖరాలకు....

విశాలాంధ్ర-బొమ్మనహాల్: సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నేమకల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ తరగతులతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

నాయకత్వంలో విద్యా విధానంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు.

ఐదు కంప్యూటర్లు కలర్ జిరాక్స్ ప్రింటర్ వితరణ...మండలంలోని నేమకల్లు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐదు కంప్యూటర్లు, ఒకటి కలర్ జిరాక్స్ ప్రింటర్ రాయదుర్గం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తనయుడు యువ నాయకుడు కాపు ప్రవీణ్ రెడ్డి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర, ఉప సర్పంచ్ తిమ్మప్ప, స్కూల్ కమిటీ చైర్మన్ మహేంద్ర, ఎంపీటీసీ చిక్కన్న శాంతయ్య, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

విశాలాంధ్ర-కూడేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని మధ్యవర్తిత్వం, దళారీతనం లేని సంక్షేమాన్ని నేరుగా పేదలకు చేరవేయడంలో జగన్ సేవలు అమోఘమని ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. 'వైస్సార్ పింఛన్ల' పంపిణీ వారోత్సవాల్లో భాగంగా గురువారం కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా విశ్వేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా లబ్ధిదారులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మండలం నూతనంగా మంజూరైన 200 కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ శివలాల్ రెడ్డి, సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, మండల ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్న ఉండగా ఎవరూ కూడా పెన్షన్ కోసం ఎవరి వద్దకు వెళ్లాల్సిన పనిలేదని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం అవరణంలోని వైయస్సార్ పెన్షన్ కానుక పెంపు, ఇంకా కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఉండగా మీరు పెన్షన్ కోసం ఎవరి దగ్గరికి వెళ్లి చేతులు కట్టుకోవాల్సిన అవసరం లేదని, రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం అంతకన్నా లేదన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, మండల ఎంపిపి పవిత్ర, జెడ్పీటీసీ

హసీనా భాను, మండల వైస్ ఎంపిపి బళ్ళారి లింగప్ప, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నూరస్వామి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, మండల ఎంపిడిఓ భాస్కర్ బాబు, తహశీల్దార్ సుబ్రమణ్యం ప్రసాద్, ఎంఈఓ తిమ్మప్ప, మండల గ్రామ పంచాయతీ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, రాళ్ల తిమ్మరెడ్డి, మల్లికార్జున, లక్ష్మి, రుద్రేష్, నాగరాజు, కదాలురు హనుమంతరెడ్డి, పరమేశ్వర, నాగలాపురం హనుమంతరెడ్డి, పెద్ద అంజనేయ, బొమ్మన్న, గంగప్ప, ఎంపీటీసీ సభ్యులు కల్యాం సురేష్, శివలింగ, ఎర్రిస్వామి, సుజి మహేష్, తిప్పే స్వామి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు సింగాడి జగదీశ్, గొల్ల సురేష్, తొండే వెంకటేశ్, బసవరాజు, శివకుమార్, గన్ని గౌడ, నల్ల బండ్ల చంద్రప్ప, హెచ్ కె.హను మంతరెడ్డి, సింగాడి మంజు,గంగిరెడ్డి, మైనార్టీ ఖాసిం పీర, హిర్దేహల్ మంజు, ఎర్రిస్వామి,రాయదుర్గం వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ మంజునాథ,ఓంకార్, మరెన్న, శివ నాయక్, శివారెడ్డి, తిమ్మరెడ్డి, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున, గంగాధర,రామకృష్ణ, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,ఫింఛన్ల లబ్ధిదారులు, పాల్గొన్నారు.

గుంతకల్లు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని మధ్యవర్తిత్వం, దళారీతనం లేని సంక్షేమాన్ని నేరుగా పేదలకు చేరవేయడంలో జగన్ సేవలు అమోఘమని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి అన్నారు.వైస్సార్ పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా గురువారం గుంతకల్లు పట్టణంలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ .భవాని,మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: అవ్వ, తాతలు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు చేనేత కార్మికుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణములో వైయస్సార్ పింఛన్ల పంపిణీ వారోత్సవాలు నిర్వహించారు. నూతనంగా వచ్చిన పింఛన్లను పంపిణీ చేశారు. ఎంపీడీవో షకీలా బేగం, సర్వే డిప్యూటీ తాహసిల్దార్ సుజాత, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, ఏపీవో సంజీవ్ కుమార్, ఎంపీపీ పద్మచంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు మనోహర్శెట్టి, రమేష్, వైకాపా మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, సర్పంచులు యోగేశ్వర్ రెడ్డి, కృష్ణ, పరమేష్, ఆంజనేయులు, వీరన్న గౌడ్, గాది లింగ, జయరాం రెడ్డి, వన్నల్లి రామాంజనేయులు, రామకృష్ణ, దేవగిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి జిల్లా వ్యాప్తంగా సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం గణేష్ కూడలిలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం పింఛన్లను వివిధ కారణాలు చూపి తొలగించడం బాధాకరమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తావని హామీ ఇచ్చి ఉన్న పింఛన్ లోనే కోత విధిస్తున్నారన్నారు. రైతుల పక్షాన నిలుస్తామన్న ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ప్రతి మండలంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్దార్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ముస్లింల సమాధులను బుధవారం రాత్రికి రాత్రే సమాధులను తొలగించి, చదును చేయడం సరియైన పద్ధతి కాదని ముస్లిముల మనోభావాలను

దెబ్బతీస్తే ఖబర్దార్ అని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఎమ్మెల్యే కేతిరెడ్డిని, వైఎస్ఆర్సిపి నాయకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం వారు పట్టణములోనీ గాంధీ నగర్ లో సమాధులను తొలగించిన స్థలాన్ని వారు పరిశీలించి, బాధను వ్యక్తం చేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మట్టి సాకు పేరుతో, సమాధులు తొలగించి, మృతి చెందిన కుటుంబాల యొక్క మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పని కుమార్, నాగురు హుస్సేన్, పటాన్ బాబు, చింతపులుసు పెద్దన్న, పురుషోత్తం గౌడ్, కృష్ణాపురం జమీర్ అహ్మద్, రాళ్లపల్లి షరీఫ్, అత్తర్ రహీం భాష, శామీర్, భీమనేని ప్రసాద్ నాయుడు, అంబటి సనత్, ఉస్మాన్, చీమల రామాంజి తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర సచివాలయం వన్ నందు, కిరికెర సర్పంచ్ భాగ్యమూర్తి ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రికని, ఎప్పటికప్పుడు అవినీతిని బట్టు బయలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందిన పత్రిక విశాలాంధ్ర అని వారు కొనియాడారువారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు భాగ్యమూర్తి, సడ్లపల్లి ఆర్ఎంపి వైద్యులు భాస్కర్ రాజు, డిజిటల్ అసిస్టెంట్ ఉదయ్, వెల్ఫేర్ అసిస్టెంట్ రంజిత, మహిళా పోలీస్ అనువ, నెంబరు మంజు, వాలంటీర్ అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సర్వమత సమ్మేళనంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణమునందు బాబయ్య స్వామి దర్గా

ఉత్సవాల సందర్భంగా దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఏర్పాటు చేసినటువంటి సర్వమత సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి జాతీయ సమైక్యత సర్వమత సమ్మేళనం అనే అంశాలపై యువత అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పలువురు మత గురువులు వక్తలు ఈ సందర్భంగా మాట్లాడారు. వారందరూ మతాన్ని గౌరవించాలని, ఇతర మతాలతో ప్రేమతో మెలగాలని సూచించారు. బాబయ్య స్వామి 750 సంవత్సరాల క్రితమే మతసామరస్యం కోసం అనేక సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ డిఎస్పి హుస్సేన్ పీరా, చిక్బల్లాపురం చెందిన శివ సాయి బాబా స్వామి, బ్రహ్మకుమారి హేమలత, బెంగళూరుకు చెందిన శివ మృత్యుంజయ స్వామి, శ్రీ సత్య సాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిల్లి చాంద్బాషా, ముస్లింల నగర అధ్యక్షుడు ఉమర్ ఫరూక్, సిద్ది సమాజ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల షటిల్ టోర్నమెంట్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని రేగాటిపల్లి రోడ్ ఎంఆర్సి (మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ ఆవరణం) లో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని ఈనెల 11వ తేదీ నుండి 15 తేదీ వరకు అనగా ఐదు రోజులపాటు ఉపాధ్యాయుల కొరకు షటిల్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గిద్దలూరు కృష్ణ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంటులో పాల్గొనేవారు 300 రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని, ఈనెల ఏడవ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 8వ తేదీన టీం సభ్యుల సమక్షంలో డ్రా తీయడం జరుగుతుందన్నారు, డ్రా తీసే సమయంలో ప్రతి టీం సభ్యులు తప్పక హాజరు కావాలని తెలిపారు. ప్రతి టీం సభ్యులు మేనేజ్మెంట్ కు సహకరించాలని తెలిపారు. ఈ సెటిల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి పదివేల రూపాయలు, రెండవ బహుమతి 5000 రూపాయలు, మూడవ బహుమతి 2000 రూపాయలు, నాలుగవ బహుమతి వెయ్యి రూపాయలు ఉంటుందన్నారు. బహుమతి దాతలుగా ధర్మవరం మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డే బాలాజీ, సీతారామయ్య జూనియర్ కాలేజ్ కరెస్పాండెంట్ సీతారామయ్య, రవిచంద్ర సిల్క్స్ నిమ్మ చంద్ర అండ్ సన్స్, శ్రీ సాయి కాలేజ్ కరస్పాండెంట్ చాంద్ భాషా ,అజంతా టైలర్స్ అధినేత అజంతా కృష్ణ వ్యవహరించనున్నారని తెలిపారు. షటిల్ టోర్నమెంట్ టీం సభ్యులకు టీ షర్టులను, మెమెంటోలను "మిస్టర్ 7 ఫ్యాషన్స్ "వారైనా వై. వెంకటనారాయణ అండ్ సన్స్ (కిరణ్, అరుణ్, అరవింద్) లు అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9985256682 కు సంప్రదించాలని తెలిపారు.

సత్య సాయి సేవా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-బుక్కపట్నం: సత్య సాయి బాబా స్ఫూర్తితో మరెన్నో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని సత్యసాయి జిల్లా కార్యదర్శి సామకోట ఆదినారాయణ తెలిపారు. పెనుగొండలో బాబయ్యస్వామి 750 సంవత్సరాల ఉరుసు మహోత్సవంలో భాగంగా గ్రామానికి చెందిన సత్యసాయి జిల్లా తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ కు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డును దర్గా మత పెద్దలు ద్వారా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా స్ఫూర్తితో తాను చేసిన సేవా కార్యక్రమాలను, సామాజిక కార్యక్రమాలను గుర్తించి తనకు ఈ అవార్డు దక్కినందుకు సంతోషకరమని, భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందజేసిన మత పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, రమేష్ నాయుడు, కృష్ణ, దర్గా కమిటీ సభ్యులు మత పెద్దలు పాల్గొన్నారు.

విద్యా సంక్షేమ సంఘం కు కృషి చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: కురుబ విద్య సంక్షేమ సంఘమునకు మరింత కృషి చేస్తామని కురుబ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు గవ్వల గోవిందు, అధ్యక్షులు ఈశ్వరయ్య,కార్యదర్శి బాలకొండ చంద్రమోహన్ ను పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని పోతుకుంట రోడ్డు- గిర్రాజు కాలనీలో గల భాగ్యలక్ష్మి సిల్క్ కేంద్ర అధినేత గోశే రాధాకృష్ణ కార్యాలయంలో కనకదాస ఉపాధ్యాయ విద్యా సంక్షేమ సంఘం 2023 సంవత్సరపు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ కు అయిన ఖర్చును, గోశే రాధా కృష్ణ వ్యవహరించడం వల్ల ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి, సంఘం తరఫున వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలయ్య, వెంకట రాముడు ,రమేష్ ,ఓబులేష్, రామాంజి నాగభూషణ మల్లికార్జున, చంద్రశేఖర్, రామకృష్ణ, జయరాం, నాగేంద్ర, వేణుగోపాల్, బి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

బూదిలి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల మండలం

బూదిలి గ్రామ పంచాయతీలోనీ కాగానిపల్లి,చిన్నారప్ప, గొల్లపల్లి గ్రామాలలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకరనారాయణ ప్రతి ఇంటికి వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇప్పటివరకు అందించిన వివరాలను వివరిస్తూ ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ తెలుసుకున్నారు. అక్కా చెల్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించండి అంటూ గడపగడపకు వెళ్లి అభ్యర్థించారు. అదేవిధంగా నాడు నేడు పథకం కింద ఐదు సెంట్లలో అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మాల గుండ్ల భూమి పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. అలాగే ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జ్, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ బూదిలి వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,జెడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాష, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, తహసిల్దార్ రంగనాయకులు, సర్పంచులు ప్రభాకర్ రావు, అశ్వర్థరెడ్డి, శ్రీరాములు,సరోజా నాగే నాయక్, రాజేంద్రప్రసాద్ బుల్లెట్ బాబు, ఉపసర్పంచ్ రాజారెడ్డి, ముసలి రెడ్డి, వీరనారాయణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, తులసి కుమార్, వెంకటకృష్ణారెడ్డి, వెంకట శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆర్ వెంకటరెడ్డి,సత్య నారాయణ, శ్రీనివాసులు, సమర సింహా రెడ్డి, తో పాటు మండల అధికారులు సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా కోఆర్డినేటర్ నియామకం

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి ఆదేశాల మేరకు హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ మీడియా కోఆర్డినేటర్ గా ఈడీగ విక్రమ్ గౌడ్ ని నియమించినట్లు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన బికె పార్థసారథి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బాబయ్య దర్గాలో గంధం వేడుక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ బాబయ్య స్వామి దర్గా 750వ గంధం వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి దర్గా పీఠాధిపతి తాజ్ బాబా కుమారులు సలావుద్దీన్ బాబా గంధాన్ని మోసుకుంటూ వస్తుండగా ఫకీర్లను నృత్యం ప్రత్యేక ప్రార్థనలు నృత్య ప్రదర్శన చేస్తూ గంధాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి దేవునికి అంకితం ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

బజ్జప్ప కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మడకశిర: రెండు రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్లో గాయపడిన మాజీ ఎంపీపీ బజ్జప్ప కుమారుడి ని గురువారం హిందూపురంలోని బాలాజీ హాస్పిటల్ లో మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. అనంతరం చేతికి జరిగిన శస్త్ర చికిత్స గురించి తెలుసుకొని స్థానిక డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా హాస్పిటల్ సిబ్బందికి తెలియజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు మండల కన్వీనర్ సింగల్ అధ్యక్షులు రామిరెడ్డి, సర్పంచ్ దేవల నాయక్, ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కారుణ్య రాజశేఖర్, నాయకులు మల్లేశప్ప నారాయణస్వామి,దివాకర్,గురు సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యము అని రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, కోశాధికారి జయసింహ, సీనియర్ ప్రతినిధులు సోలిగాళ్ళ వెంకటేశులు, సత్రశాల ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో గురువారం ఈ నెల 8వ తేదీన నిర్వహించబడు, ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల కోట మున్సిపల్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్ రెడ్డి,బండారు చలం, సత్రశాల కిరణ్ కుమార్, శివయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

బీసీ సెల్ అధ్యక్ష ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర-నల్లమాడ: మండల కేంద్రంలోని వైఎస్సార్ సిపి మాజీ కన్వీనర్ పొరకల రమణకు వైసీపీ బీసీసెల్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు గా నియామకం చేసినందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో రమణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కు సన్మానం నిర్వహించారు. పాల్గొన్న వారిలో నాయకులు జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, గంగాపురం దొన్నికోట సర్పంచ్ లు లింగమూర్తి, నాగరాజు నాయుడు టీడీ కేశవరెడ్డి, భాస్కర్ రెడ్డి, రామక్రిష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నూనె నాణ్యత పరిశీలన

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: స్థానిక మండల కేంద్రంలోని పలు చికెన్ కబాబ్ సెంటర్ లపై, తోపుడుబండ్లపై నిర్వహిస్తున్న నూనె ఆధారిత



తినుబండారాల దుకాణాలపై సత్యసాయి జిల్లా ఆహార భద్రత అధికారి రామచందర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు. అధికారి మాట్లాడుతూ నూనె తనిఖీ చేసినప్పుడు 20 శాతం కంటే ఎక్కువ పర్సెంటేజ్ చూపిస్తే అది కల్తీ నూనెగా నిర్ధారిస్తామని, ఇటువంటి దుకాణ యజమానుదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూనెలో ఒకటి రెండు సార్లు మాత్రమే వేడి చేయాలని, పలుమార్లు వేడి చేయడం ద్వారా నూనె విషతుల్యమై ప్రజలు ఆరోగ్యం దెబ్బతింటుందని క్యాన్సర్, చర్మవ్యాధులు తలెత్త అవకాశం ఉందని దుకాణదారులకి ప్రజలకి తెలిపారు.

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలో భాగంగా చిలమత్తూరు మండలం చాగలేరు పంచాయతీ శానగానిపల్లి గ్రామం నందు గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి జీవన విధానంలో మెరుగులు దిద్దాలనేటువంటి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు. ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బేకరీ గంగాధర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు జయచంద్ర, మండల్ ఐటీడీపి కోఆర్డినేటర్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివ, శ్రీ రామప్ప, బాలాజీ, ఆదిమూర్తి, ఆంజనేయులు, నాగరాజు, కార్యకర్తలు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

సమాధుల స్థలం అభివృద్ధి కోసమే కార్యక్రమాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని ముస్లిం సమాధుల స్థల అభివృద్ధి కోసమే అక్కడ చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఈ విషయాన్ని రాజకీయం చేయరాదని పట్టణ మత పెద్దలు రహమతుల్లా, సయ్యద్ మునాఫ్, తాహిర్ మౌలానా, తురబ్ మౌలానా,జామియా మసీద్ ముత్తు వల్లి ముస్తాక్ అహ్మద్, మదీనా మసీదు ముత్వల్లి జాకీర్ హుస్సేన్, అంజుమాన్ కమిటీ అధ్యక్షులు ఖలీల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ నగర్ లో గల ముస్లింల యొక్క సమాధుల స్థలాన్ని అభివృద్ధి పరచి అందరికీ అనుకూలంగా ఉండే విధంగానే తాము ట్రస్టు నిధులతో కార్యక్రమాలు చేపట్టడం జరుగు తోందన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు ఈ విషయంలో జోక్యం చేసుకొని బురద చల్లడం మానుకోవాలన్నారు. భవిష్యత్తులో కూడా ముస్లింలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ముస్లిం సోదరులు కూడా తప్పుడు సమాచారానీ ,అపోహలను నమ్మవద్దని వారు కోరారు. ముస్లింల అభివృద్ధి కొరకే ముత్వల్లీలు నిరంతరం కృషి చేస్తున్నారన్న విషయాన్ని కూడా వారు గుర్తు చేశారు.

ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండలం శెట్టిపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో గురువారం ఎస్సీ కాలనీలో వెలసిన సల్లాపురమ్మ ఆలయానికి పనులు ప్రారంభించడంతో కొత్త శోభ సంతరించుకుంది. అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్ చామంతి, ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి సొంత నిధులతో ఎన్నో ఏళ్ల నుంచి ఆలయం అభివృద్ధికి నోచుకోకుండా నిలిచిపోవడంతో గ్రామ ఆలయ అభివృద్ధికి తోడ్పాటును అందించారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలనీవాసులు ఆలయ అభివృద్ధిని చేయాలని కోరారు. దాంతో ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ చొరవతో ఆలయ అభివృద్ధికి సహకారమందిస్తానని వాగ్దానం చేయడంతో, సుమారు రూ.2 లక్షల సొంత నిధులతో ఆలయానికి కొత్త శోభ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి స్లాబ్ పనులు పూర్తి చేశారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

రేపు కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - అగళి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం మధ్యాహ్నం 1.30 నూతనంగా మంజూరైనపెన్షన్ పంపిణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు డా. తిప్పేస్వామి అధ్యక్షతన వైయస్ఆర్ పెన్షన్ వారోత్సవాలు లో భాగంగా నూతనంగా ఫించను లబ్ధిదారులకు ఫించను పంపిణీ పెరిగిన ఫించను పంపిణీ పై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నకు మండల పరిషత్తు అధ్యక్షులు రేణుకా కామరాజు, జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజక వర్గం సభ్యులు శ్రీ ఉమేష్ ఆచార్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్తు కో ఆప్షన్ సభ్యులు, సచివాలయం కన్వీనర్ లు, కార్పొరేషన్ ల డైరెక్టర్లు, పంచాయతీ కార్యదర్శి లు, సచివాలయం ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, పెన్షనర్లు పాల్గొని వైయస్సార్ ఫించను పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని మామిళ్ళకుంట క్రాస్ చెందిన నరేష్ (19)అనే యువకుడు గురువారం రాత్రి ఇంటిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బేల్దారి పని చేసుకుని జీవించేవాడని ప్రేమ విఫలం అవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకున్నాడు. పరిసర ప్రాంతాల వారు గమనించి తలుపులు పగలగొట్టి బయటకు తీసి కొత్తచెరువు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ధర్మవరం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లింగన్న తెలిపారు.

కంది పంట ప్రయోగాలు

విశాలాంధ్ర- బత్తలపల్లి : రైతులు సాగు చేసిన కంది పంట ప్రయోగాలు అధికారులు నిర్వహించారు. గురువారం మండల గణాంకా అధికారి డాక్టర్. కే.ఎల్. ఎన్. శర్మ ఆధ్వర్యంలో కంది సాగు పంట కోత ప్రయోగాలను మండల పరిధిలోని రాఘవంపల్లి, ఈదుల ముష్టూరు, బత్తలపల్లి రెవెన్యూ గ్రామాలలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఏఈ ఓ వీరాంజనేయులు వీహెచ్ఏ హసీనా, వీఏఏ నికిత కుమారి, వీఎస్ఏ ముత్యాలప్ప తదితర అధికారులు పాల్గొని రైతుల సమక్షంలో పంట కోత ప్రయోగాలను నిర్వహించారు.

అర్హులందరికీ పింఛన్లు

విశాలాంధ్ర-కొత్తచెరువు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పాలన అందిస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. కొత్తచెరువు లోనే వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గురువారం నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా 254 నూతన పింఛన్లు మంజూరైనాయని, వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు, వైస్ ఎంపీపీ గంగరాజు, సరళ, రామచంద్ర, వైసిపి నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, వాల్మీకి శంకర్, భాస్కర, బళ్ళారి బాబు, షాజహాన్, రఘునాథరెడ్డి, నరసింహారెడ్డి, సర్పంచులు అలివేలమ్మ, గీతాబాయి, కేశవరెడ్డి, హరిత, ప్రకాష్, ఇంద్రమ్మ, ఎంపీడీవో సిద్దారెడ్డి, తాహసిల్దార్ రామాంజనేయ రెడ్డి, ఏపీవో నాగిరెడ్డి, ఏపీఎం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా నెరవేరుస్తున్నాడు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన 103 పెన్షన్లను పంపిణీ చేశారు. పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి,మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, పుడా చైర్పర్సన్ లక్ష్మీ నరసమ్మ, వైస్ చైర్మన్లు తిప్పన్న, లక్ష్మీనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు భాస్కర్ రెడ్డి, సూర్య గౌడ్, సాయి గీత, నాయకులు నారాయణరెడ్డి, రమేష్, తదితరులు

మడకశిర: రాష్ట్రంలో అవ్వదతలకు భరోసానివ్వాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెన్షన్లను క్రమంగా పెంచుతూ నేటికీ 2750 చేశారని తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతన పెన్షన్ల మంజూరు కార్యక్రమాన్ని చేపట్టారు.దీంతోపాటుగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లను మంజూరు చేస్తోందని దీనిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విష ప్రచారాలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఇందులో భాగంగానే మడకశిర మండలంలో రూరల్ కు 151 అదేవిధంగా మునిసిపాలిటీకి 71 నూతన పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. కుంచతిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళిని, డైరెక్టర్లు బిఎల్ రామకృష్ణ,నాగరాజుగౌడ్, మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, ఎంపీపీ కవితా సత్యనారాయణ,జడ్పిటిసి సరోజమ్మ గారి మూర్తి, ఏ డి సి సి బ్యాంక్ డైరెక్టర్ కారుణ్య రాజశేఖర్,వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి,సర్పంచులు దేవల నాయక్, ఆర్మీ మూర్తి,తిమ్మా రెడ్డి,నాయకులు బాలకృష్ణారెడ్డి,జిల్లెడుకుంట మంజునాథ్,సతీష్ రెడ్డి,తిప్పేస్వామి,ఇన్చార్జ్ ఎంపీడీవో నరసింహమూర్తి,

సచివాలయ కన్వీనర్లు నారాయణస్వామి,నాగేష్,గోపి పాల్గొన్నారు.

బుక్కపట్నం: వైసిపి ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో 261మందికి నూతన పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మి రాజు, వైస్ ఎంపీపీ రత్నాకరం పార్వతి, అగ్రి అడ్వైజరి రమణారెడ్డి, రామలింగారెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, హౌసింగ్ ఏ చంద్రశేఖర్, కో ఆప్షన్ నెంబర్ యూస ఫ్, నాయకులు పూలకుంట్ల నాగభూషణం , కొత్తకోట కేశప్ప, మల్లికార్జున , నారాయణ స్వామి,సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.